ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక • 21 మార్చి • 2003





చెహోవ్ కథ

# సుప్త స్వప్నం

రష్యన్‌మూలం: చెహోవ్
తెలుగు గొంతు:
కరుణారుణ

**ఆ పల్లె గాఢ నిద్రలో మునిగి వున్నది. చిన్న వూరు. రెండు మూడు వీధులకన్నా లేవు. దూరంగా కుక్క మొరుగుతున్నది. మరి కాసేపట్లో తెల్లవారుతుంది.**

అందరూ నిద్రపోతున్నా, మందులషాపు యజమాని భార్య మాత్రం కొంగు తలమీదకి లాక్కుంటూ కూర్చుంది. ఎంత ప్రయత్నించినా నిద్రరాలేదు. ఎవరో గొంతు నలిపేస్తున్నట్టుగా, విసుగ్గా, చికాకుగా వుంది. ఏడవాలని వుంది. కాని కన్నీళ్లు రావడం లేదు. వెనకాల మంచం మీద భర్త ముడుచుకొని పడుకున్నాడు. మీద దోమలు వాలి రక్తాన్ని పీల్చేస్తున్నా అతడికి మెలకువ రావటం లేదు. ఎంత నిద్రలో వున్నాడంటే కత్తిపోట్లు, కౌగలింతలూ కూడా అతణ్ణి లేపలేవు.

మందుల దుకాణం వూరి పొలిమేరల్లో వుంది. కిటికీలోంచి చూస్తే పొలాలూ, మైదానాలూ, హైవే కనిపిస్తాయి. చీకటి పల్చనై ఆకాశం రంగుమారుతోంది - దిగంతంలో ఎర్రటి మంటలాగా మరోపక్క ఎర్రటి బెలూన్ లాంటి చంద్రుడు.

ఆ నిశ్శబ్దంలో గుర్రబ్బగ్గి గంటలు. గిట్టల చప్పుడు బగ్గీని దూరంగా ఆపి, యూనిఫాం వేసుకున్న యిద్దరు వుద్యోగులు దిగారు.

'ఇది మందుల షాపా?' అంటూ అడిగాడొకడు.

'అవునవును'. అన్నాడు మరొకడు,

'యజమాని పడుకున్నట్టున్నది. కూర్చున్న వాళ్లెవరూ?'

'వాడి భార్య.'

ఆ నిశ్శబ్దంలో, దూరంగా వున్న వాళ్ల సంభాషణ స్పష్టంగా వినిపిస్తున్నది.

'మనిషి బాగున్నట్టుందే. ఈవిడ ఆ గాడిదనెలా చేసుకుందిరా?'

'పెళ్లికి బలవంతపరిచే పరిస్థితులు చాలా వుంటాయిలే. అయాం షూర్, ఆవిడ వాణ్ణి ప్రేమించడం లేదు. బలవంతంగా వాడి పక్కన పడుకుని వుంటుంది. లేపి చూద్దాం పద. నిద్రలో ఆమె మొహం ఎంత ముద్దొస్తుందో - మందుల సీసాలకూ, ఆడదానికీ తెలియని మూర్ఖుడు.'

'ఊరికే వెళితే బాగుండదు. ఏదైనా కొందాం... మందుల షాపు కదా. ఎప్పుడు వెడితే అప్పుడు కొనాల్సిందే. మందివ్వాల్సిందే.'



తలుపు మీద చప్పుడు వినిపించింది. గుర్రు పెట్టి నిద్రపోతున్న భర్త వైపు నిస్సహాయంగా చూసి శాలువా కప్పుకొని వెళ్లి తలుపుతీసింది.

ఆ యిద్దరు మనుషుల్నీ చూడగానే విసుగు మాయమైంది గాని భయం పట్టుకుంది.

'ఏం కావాలి?'

'సారీ, మాకో పదిహేను కోపెక్కుల పుదీనా మాత్రలు కావాలి.'

షెల్ఫ్ పై నించి, జాడీ దించి, మాత్రలు లెక్కపెట్టింది. కళ్లార్పకుండా వాళ్లామెనే గమనించారు.

'మందుల షాపులో ఆడవాళ్లను చూడటం యిదే మొదటిసారి'. అన్నాడొకడు.

'ఎవరైతేనేమిటి. అసిస్టెంట్లను పెట్టుకోలేదు. ఇద్దరం కలిసి షాపునడిపిస్తాం' అంది.

'ఓ యస్. తప్పేమీ లేదు. కాని కొన్ని మందులు చాలా ప్రమాదకరమైనవి. పొరబాటున సీసా మూత తీసి వాసన చూసినా ప్రాణం మీదికి వస్తుంది తెలుసా.'

ఆమె మాట్లాడకుండా మందు పొట్లాం కట్టి యిచ్చింది. 'మరొక్క పది కోపెక్కుల సోడా'.

షెల్ఫుపై నుంచి మరో జాడీ తీసి సోడా కొలిచింది.

'మీరు ఏమనుకోకపోతే తలనొప్పి మాత్రలేమైనా వున్నాయా?'

'ఉన్నాయి'.

'ఎక్సలెంట్. మాత్రలూ, కప్పు నీళ్లూ యివ్వండి. వేసుకుంటాం.'

ఆమె వెనక్కి తిరగ్గానే.

'ఫస్ట్ క్లాస్ సరుకు గురూ. వెళ్లాలనిపించడం లేదు. ఆ వానపాము గాడు నిద్రపోతున్నాడో చూడు, ఇలాంటి మనిషిని వాటేసుకుని పడుకోకుండా.. పాపం, జాగారం చేస్తూ మనకు సేవ చేసున్నది.

మందూ, నీళ్ల బాటిల్ కౌంటర్ మీద పెట్టింది.

'ష్. అంతా గట్టిగా పెట్టకండి. మీ భర్తగారు లేస్తాడు.'

'లేస్తే ఏం?'

'అబ్బే ఏం లేదు. మీగురించి స్వీట్ డ్రీంస్ కంటున్న ఆయనకు నిద్రాభంగమవుతుందని.'

'అంతేకాదు. ఓ నిజం చెబుతాను వినండి. ఏ మొగుడికీ పెళ్లాం విలువ తెలియదు. గుర్రుపెట్టి నిద్రపోవటం తప్ప. అవునూ, కాస్త రెడ్ వైన్ కూడా వుంటే యిస్తారా?'

'ఇంకా ఏమేం కావాలో చెప్పండి' అందామె నవ్వుతూ.

'మాకు రెగ్యులర్ డ్రింక్సు కావాలి. అవి మీ దగ్గర వుండవు. కాని మెడిసినల్ వైన్ అయితే వుంటుంది గదా.'

'ఆ వుంది.'

## ఫెయిల్యూర్ మహిమ

మొదట్లో చేసిన చిత్రాలు హిట్టయితే ఓ. ఇక తమంత వారు లేరని ఆకాశానికి ఎగిరిపోతుంటారు. 'గదర్' చిత్రం సూపర్ హిట్టయ్యాక అమీషాపటేల్‌కు మామూలు జనం ఎవరూ కళ్లకు అస్సలు కనిపించలేదు. అఫ్తాబ్ శివదసానీతో 'సునో ససుర్‌జీ' చిత్రంలో చేసేందుకు నానా



నఖరాలూ పోయిందట, తను పెద్ద హీరోయిన్ అనే దృష్టితో. కానీ సక్సెస్ అనేది ఎల్లప్పుడూ, అందరినీ వరించదు కదా! ఆ సంగతి అర్థం కావటానికి మరి కొన్ని ఫెయిల్యూర్‌లు చూడవలసివచ్చింది అమీషకు. ఇప్పుడు ఇంకా పేరు పెట్టని చిత్రంలో అదే అఫ్తాబ్ శివదసానీతో చేసేందుకు అంగీకరించటంతో పాటు, దాన్ని వీలున్నంత త్వరగా పూర్తి చేసేందుకూ ఉత్సాహం చూపుతాందిట. అంతా ఫెయిల్యూర్ మహిమ! ఇంతకు ముందు బోలెడంత మంది హీరోయిన్లు ఇలాగే చేశారు మరి!

ఎస్.

'వండర్ ఫుల్.'

'ఎంత కావాలి?'

'ఎంత తాగగలిగితే అంత.'

కౌంటర్ ముందరి స్టూల్స్ మీద కూర్చున్నారిద్దరూ.

'వైనంత బాగోలేదు... గాని మీరు బాగున్నారు. థాంక్స్.'

'స్టాపిట్.' అంది ఆమె కర్కశంగా.

'అబ్బా. ఇప్పుడు మేమేమన్నామనీ. పొగడ్డం కూడా తప్పే. మీకళ్లలోనే వుంది వైన్.

వాళ్ల తాగిన వాగుడూ, ఎరుపెక్కిన ఆ కళ్లూ ఆమెక్కోపం తెప్పించిన మాట వాస్తవమే గాని, ఏవో తెలియని కోరికల్ని గూడా చిగురింపజేసాయి. వాళ్ల వాగుడును అడ్డుకుంటూనే ఆమె ఆ సంభాషణలో చురుకుగా పాలుపంచుకున్నది. చివరికి బలవంతాన రెండు గుక్కల వైన్ కూడా తాగింది.

'మీరు మందు లెప్పుడూ మా దగ్గరే కొనాలి. ఈ దిక్కుమాలిన వూళ్లో కస్టమర్లే రారు. బోరుకొట్టి చస్తున్నాను.' అంది.

'అవునండీ. సామెతలు చెప్పుకుందాం. పంది ముందర ముత్యాలు. కాని ముక్కుకు దొండపండు. మీరిక్కడ వుండటం మా అదృష్టం తెల్లారినట్లుంది. ఇక వస్తాం. త్వరలో'

ఆమె లెక్కలు వేసి

'బిల్లు పన్నెండు రూబుళ్ల నలభై ఎనిమిది కోపెక్కులు' అంది.

పర్సులోంచి నోట్లు తీస్తూ,

'మీ హజ్బెండు ఎంత చక్కగా నిద్రపోతున్నాడో చంటిపాపలాగా. స్వీట్ డ్రీంస్.' అన్నాడు ఒకడు.



'డోంటాక్ ఫూలిష్' అందామె. కోపంతో మొహం ఎర్రబడింది.

'నో నో. నాది ఫూలిష్ టాక్ ఏ మాత్రం కాదు. యవ్వనంలో యవ్వన సహజమైన పనులు చేసిన వాడే అదృష్టవంతుడు' అన్నాడు షేక్స్‌పియర్'. అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

'వదులు' అంటో చెయ్యి వెనక్కి లాక్కుంది. వాళ్లు చాలా అయిష్టంగా, కాళ్లీడిస్తూ కదిలారు.

ఆమె మళ్లీ కిటికీ వద్దకు వచ్చి కూర్చుంది. వెళ్తూ వెళ్తూ వాళ్లేం మాట్లాడుకొని వుంటారా అన్న వూహ మదిలో మెదిలింది. ఉద్రేకంలో గుండె చప్పుడు పెరిగింది. కణతలు అదిరాయి. శరీరం వేడెక్కింది.

ఆ యిద్దర్లో ఒకడు మళ్లీ వెనక్కి వచ్చాడు. తలుపుదాకా వచ్చి మళ్లీ వెనక్కెళ్లాడు. మళ్లీ వచ్చాడు.

'ఇంకా ఏం కావాలి?' అందామె.

'నాకు పదిహేను కోపెక్కుల....'

ఈసారి నిద్రలేచిన యజమాని ఆవులిస్తూ షెల్ఫ్‌పై నుంచి జాడీ తీసి మందు వంపాడు.

అతడు వెడుతూ వెడుతూ మందుపొట్లం మురికి కాలవలో పారేయ్యటం ఆమె గమనించకపోలేదు.

'ఇంత ఛండాలమైన బతుకు నాకెందుకిచ్చావురా భగవంతుడా' అంటూ రోదించింది.

ఇవేమీ పట్టని భర్త 'పదిహేను కోపెక్కులు కౌంటర్ మీదున్నాయి. తీసి టేబుల్‌లో జాగ్రత్తగా పెట్టు' అంటూ భార్యను ఆదేశించి మళ్లీ నిద్రకుపక్రమించాడు. ■